ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 01.09.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడం న్యాయ వ్యవస్థ ముందున్న అతి పెద్ద సవాలని , భాగస్వాములందరూ కలిసి కృషి చేసి పెండెన్సీ తగ్గించాలనీ రాష్ట్రపతి ద్రౌపది ము ర్ము చెప్పారు.
2. గిగ్, ప్లాట్ఫాం కార్మికులకు కూడా సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ చెప్పారు.
3. ఉభయ తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. గుజరాత్ లో పరిస్థితి కొంత మెరుగైంది.
4. Us ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో మన దేశానికి చెందిన రోహన్ బోపన్న ఇండోనేషియా క్రీడాకారుడు Aldila Sutjiadi పురుషుల సింగిల్స్ మిక్స్ డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్స్ కి చేరుకున్నారు.

**PRESIDENT JUDICIARY CONFERENCE – EARLY:**

న్యూఢిల్లీలోని భారత మండపంలో జిల్లా న్యాయ వ్యవస్థ పై రెండు రోజుల జాతీయ సదస్సును ఈ సాయంత్రం ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు . కేసుల బ్యాక్లాగ్ సమస్యను పరిష్కరించేందుకు భాగస్వాములందరూ ఏకమై పరిష్కారాలు కనుగొనాలని ఆమె సూచించారు. ఈ సదస్సులో మాట్లాడుతూ న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మే ఘ్వాల్ సుప్రీంకోర్టు 75 సంవత్సరాల ప్రస్థానం పూర్తి చేసుకోవడం పట్ల సంతోషం ప్రకటించారు . న్యాయ వ్యవస్థకు సానుకూలమైన వాతావరణం ఉండాలని దీనిద్వారా న్యాయవ్యవస్థ అందరికీ అందుబాటులో ఉండి వ్యక్తిగతంగా సమిష్టిగా జాతి నిర్మాణానికి వారు దోహదించగలుగుతారని

ఆయన అన్నారు. ఈ సదస్సులో మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయమూర్తి కేసుల పెండింగ్ సంఖ్యను తగ్గించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ ఒక కార్యచరణ ప్రణాళికను రూపొందించిందని కేసుల సమర్ధ నిర్వహణ ద్వారా పెండెన్సీ తగ్గించేందుకు ఈ కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తామని చెప్పారు. కోర్టులో కేసు విచారణకు వచ్చే ముందరే ప్రీ లిటిగేషన్ వివాద పరిష్కారం కూడా ఒక వ్యూహమని ఇటువంటి వివిధ వ్యూహాల ద్వారా కేసుల సంఖ్య తగ్గించగలుగుతామని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు తన తొలి జాతీయ లోక్ అదాలత్ ముగించిందని ఐదు రోజుల్లో సామరస్య పురకంగా దాదాపు 1,000 కేసులు పరిష్కరించగలిగామని ఆయన చెప్పారు . జిల్లా న్యాయవ్యవస్థలపై ఈ జాతీయ సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న ప్రారంభించారు.

NSD

**MANDAVIYA-MEETING**:

తాత్కాలికంగా ప్రాజెక్టులు జరిపే కార్మికులు ప్లాట్ ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని కార్మిక , ఉపాధి కల్పనా శాఖ మంత్రి డాక్టర్ మనసుఖ్ మాండ వీయ చెప్పారు . న్యూఢిల్లీలో ఈరోజు ఒక సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఆయన ... వారికి అవసరమైన సామాజిక భద్రతను కల్పించేందుకు ప్రభుత్వం ఒక సమగ్ర వ్యూహాన్ని రూపొందిస్తోందని అన్నారు. స్వల్ప కాళికంగా లేదా ప్రాజెక్ట్ ఆధారిత ఉద్యోగాలు ఉపాధి ద్వారా పనిచేసే వారిని గిగ్ కార్మికులుగా వ్యవహరిస్తారు. ఒక కంపెనీ తరఫున ఉద్యోగం చేసే బదులు వారు అనేకమంది క్లైంట్లకు సేవలు అందిస్తారు. సామాజిక భద్రత చర్యల అమలుకి వీలు కల్పించేందుకు ఈ -శ్రమ్ పోర్టల్ ద్వారా కార్మికుల పేర్ల నమోదు చేపడతామని మంత్రి చెప్పారు. వినియోగించే కంపెనీలు ఈ పోర్టల్ పై వారి పేర్లు రిజిస్ట్రేషన్ జరిగేలాగా చొరవ తీసుకోవాలని మండ వీయ చెప్పారు . భాగస్వాములందరితో కలిసి ఉపాధి కార్మిక మంత్రిత్వ శాఖ సన్నిహితంగా పనిచేస్తుందని మంత్రి చెప్పారు.

NSD

**SCHME:**

దేశంలో ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీకి ఒక సుస్థిరమైన , సానుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభిస్తుందని ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. న్యూఢిల్లీలో ఎకనామిక్స్ టైమ్స్ ప్రపంచ నాయకుల ఫోరం ఉద్దేశించి ప్రసంగస్తూ... మన దేశంలో వినియోగిస్తున్న మొబైల్ ఫోన్లలో 99% దేశీయంగానే ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు. ఈ ఏడాది ఆపిల్ సంస్థ కూడా తన కొత్త నమూనా ఫోను మన దేశంలోనే ఉత్పత్తి చేస్తుందని ఆయన తెలియజేశారు. పెద్ద సంస్థల గుత్తాధిపత్యం లేకుండా చూసేందుకు ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామీకరిస్తోందని కూడా ఆయన అన్నారు.

NSD

**FPIs**:

విదేశీ పెట్టుబడిదారులు వరుసగా మూడవ నెల కూడా మన మార్కెట్లలో సానుకూలమైన పెట్టుబడి ధోరణిని కొనసాగిస్తూ ఆగస్టు మాసంలో భారత పెట్టుబడి మార్కెట్లలోకి 25 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టారు . విదేశీ పోర్ట్ ఫోలియో పెట్టుబడిదారులు ఈక్విటీ మార్కెట్లలో 7,320 కోట్ల రూపాయలు రుణ మార్కెట్లలో 17,960 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టారని డిపాజిటర్ల గణాంకాలు వెల్లడించాయి . దీంతో ఈనెల మొత్తం భారత పెట్టుబడి మార్కెట్లోకి 25,280 కోట్ల రూపాయల పెట్టుబడి వచ్చింది. అంతకుముందు జూలై మాసంలో 32,000 కోట్ల రూపాయలు జూన్ మాసంలో 26 వేల కోట్ల రూపాయల మేరకు కూడా అధికంగా పెట్టుబడులు వచ్చాయి. ఇంత వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో భారత్ పెట్టుబడి మార్కెట్లలోకి లక్షన్నర కోట్ల రూపాయల మేరకు విదేశీ పెట్టుబడులు వచ్చాయి.

NSD

**LEAD RAINS:**

గుజరాత్ లో భారీ వర్షపాతం వరద పరిస్థితి కొంతగా మెరుగైంది . దీనివల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక అంతర్ మంత్రిత్వ కేంద్ర బృందాన్ని ఏర్పాటు చేసింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అధ్యక్షతన ఈ బృందం వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేస్తుంది . త్వరలో రాష్ట్రంలో వరద ప్రాంతాల్లో ఈ కేంద్ర బృందం పర్యటించనుంది. 25 నుంచి 30వ తేదీ మధ్య గుజరాత్ లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కొరవడంతో తీవ్ర నష్టం జరిగింది. ఇది అరేబియా సముద్రం వద్ద రాజస్థాన్ గుజరాత్లో ఏర్పడ్డ వాయుగుండం కారణంగా కురిసిన ఈ భారీ వర్షపాతంతో మధ్యప్రదేశ్ , రాజస్థాన్ కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్ లో కూడా ఈసారి భారీ వర్షపాతం ఆకస్మిక వరదలు, కొండచిలు విరిగిపడ్డ సంఘటనలు అనేకం జరిగాయి . ఈ రాష్ట్రాల ఉన్నతాధికారులను తాము సంప్రదిస్తున్నామని , అన్ని చోట్లకి అంతర్మం కేంద్ర బృందాన్ని పంపుతామని హోం మంత్రిత్వ శాఖ తెలియజే సింది. వర్షాలు వరదల వల్ల ప్రభావితమైన రాష్ట్రాలకు అన్ని విధాల సహాయం అందించేందుకు కేంద్రం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ ఏడాది వర్షాకాలంలో వరదల వల్ల తీవ్ర ప్రభావం ఎదుర్కొన్న అస్సాం, కేరళ , మిజోరం , త్రిపుర రాష్ట్రాలకు కూడా అంతకుముందు రాష్ట్రాల నుంచి విజ్ఞప్తి అందడానికి ముందే కేంద్రం తన బృందాన్ని పంపి అంచనాలో తయారు చేయించింది. మహారాష్ట్రలో అనేక చోట్ల భారీ వర్షాలు తగ్గుముఖం పడ్డాయి. రాజధాని ముంబై శివారు ప్రాంతాల్లో కూడా వర్షాలు తగ్గాయి. అయితే జల్నా, పర్భని, హింగోలి జిల్లాలకు మాత్రం భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది . నాందేడ్ , లాతూర్ జిల్లాల్లో ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించారు. నాందేడ్ జిల్లాలో గత 24 గంటలుగా నిరంతరాయంగా వర్షం కురుస్తోంది.

**ఉభయ తెలుగు రాష్ట్రాలలో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి.**

NSD

**AP-CM**:

ఆంధ్రప్రదేశ్ లో వివిధ జిల్లాలో భారీ వర్షాలు, వరదల పరిస్థితి గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈరోజు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, మంత్రులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి తాజా పరిస్థితులను అంచనా వేసి ప్రతి జిల్లాల్లో ప్రజి విభాగం ద్వారా తీసుకుంటున్న చర్యలు కూడా అంచనా వేశారు.

NSD

**RAINS:**

దక్షిణ బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణలో నిన్నటి నుంచి సాధారణ జనజీవితం స్తంభించిపోయింది. గత రాత్రి కళింగపట్నం వద్ద వాయుగుండం తీరం దాటినప్పటికి మరో 24 గంటలు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ సహా వివిధ పట్టణాలు , గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలు , రోడ్లు , ఇళ్లు, వ్యవసాయ క్షేత్రాల్లో వరద నీరు చేరడంతో ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రేపు ప్రభుత్వ , ప్రైవేట్ విద్యా సంస్థలకు తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అదే విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయ సెలవులను రద్దు చేసింది. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రేపటి వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు , పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని , ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. సచివాలయం నుంచి భారీ వర్షాల సహాయ రక్షణ పునరావాస చర్యల గురించి జిల్లా కలెక్టర్లు , పోలీస్ కమిషనర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ మంత్రి, ఈ మేరకు ఆదేశాలు ఇచ్చారు.

NSD

**SREESAILAM:**

భారీ వర్షాల కారణంగా హైదరాబాద్ - శ్రీశైలం జాతీయ రహదారిపై అనేక చోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. అమ్రాబాద్ మండలంలోని ఈగలపెంట - పాతాళ గంగ మధ్య కొండ చరియలు విరిగిపడ్డాయి.

DESK

**TRAINS:**

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో దక్షిణ మధ్య రైల్వే గోదావరి ఎక్స్ ప్రెస్ తో సహా 19 రైళ్లను రద్దు చేసింది. ట్రాక్ లపై వరద నీరు నిలిచి ఉండడంతో మరో 15 రైళ్లను దారి మళ్లించింది.

DESK

**US OPEN**:

యుఎస్ ఓపెన్ టెన్నిస్ పోటీలో పురుషుల మిక్సిడ్ డబుల్ క్వార్టర్ ఫైనల్స్ లోకి మన దేశానికి చెందిన రోహన్ బోపన్న ఇండోనేషియా కి చెందిన Aldila Sutjiadi ప్రవేశించరు. ప్రీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో వారు తమ ప్రత్యర్థులపై 0-6, 7-6, 10-7 తేడాతో గెలుపొందారు. పురుషుల డబుల్స్ విభాగంలో కూడా బొప్యాన్న మూడవ రౌండ్ లోకి ప్రవేశించారు స్పెయిన్ అర్జెంటీనాకి చెందిన ప్రత్యర్థులపై వారు విజయం సాధించారు.

NSD

**KGS** **EP-I** **01.09.2024**

**PRESIDENT JUDICIARY CONFERENCE - EARLY**

President Droupadi Murmu today said that reducing pendency of cases is a big challenge facing the judiciary. Addressing the two-day National Conference of District Judiciary at Bharat Mandapam in New Delhi this